# నా డైరీలో ఒక పేజీ

హార్ధిక


ఈ లోకంలో రెండు రకాల మనుషులు ఉన్నారు. ఏ రోజుకు ఆరోజు నిద్రలేస్తూనే ఈ ప్రపంచాన్నీ, అది మన మీదకు విసరే సవాళ్ళను తిట్టుకుంటూ, వాటిని ఎదుర్కోవలసిన అగత్యాన్ని ద్వేషిస్తూ, మళ్ళీ నిద్రలోకి జారుకోవాలనుకునేవారు మొదటి రకం. మనలో చాలామందిమి ఈ కోవలోకే వస్తాం. జీవన సత్యాల నుంచి పలాయనం చిత్తగించడానికి ఈ తరహా మనుషులు నిద్రను ఆశ్రయిస్తారు. వీరిది మగత నిద్ర కాదు, గాఢ నిద్రే. ఆ గాఢ నిద్రనుంచే వీరు మెలకువలోకి వస్తారు.

ఇక రెండో తరహా మనుషులున్నారు. ఈ కోవలో చాలా కొద్దిమందే ఉంటారు. నిత్యం మెలకువగా ఉండటానికి. వారికి నిద్ర అక్కర్లేదు. వారి దృష్టిలో జీవితమంటే ఓ విజయ యాత్ర, ఏదో సాధించాలనే దీక్ష. వారు మరుసటి రోజు కోసం ఎదురుచూస్తుంటారు. ఎప్పుడు తెల్లవారుతుందా, ఎప్పుడు ఆనందంగా జీవన సంఘర్షణలోకి దూకుదామా అని ఉవ్విళ్ళూరుతుంటారు. తమ కలలు నిజం చేసుకోవడానికి ముందుకు ఉరుకుతారు. ప్రతి రోజూ ఈ జీవన పోరాటంలో తాము సాధించిన విజయాలను తలచుకుంటూ నిద్రలోకి జారుకుంటారు. వారికి నిద్ర అనేది రెండు పోరాటాల మధ్య సంతోషకర విరామం. వారు నిద్రలో మహాస్వప్నాలు కంటారు. అయితే, వీరిది గాఢ నిద్ర కాదు, మగత నిద్రే. రోజూ నిద్ర లేవగానే తమ కలలను నిజం చేసుకోవడానికి నడుం బిగిస్తారు. ఈ రెండు రకాల మనుషుల మధ్య బోలెడంత తేడా ఉంది. అది నక్కకీ నాగలోకానికీ మధ్య ఉండే తేడా, నాయకుడికీ అనుచరుడికీ మధ్య ఉండే తేడా.

***

ఓ శీతాకాల ఉదయ సంధ్యలో, చంద్రుడు నింగినుంచి ఇంకా తొలగిపోకముందే, నేను ఒంటరిగా నడక మొదలు పెట్టాను.

అన్నట్టు, నేను పైన చెప్పుకున్న రెండు కోవల్లో ఏ ఒక్కదానికీ చెందను.నేను తృప్తిగా జీవిస్తున్న మనిషిని. నేను సాధించాలనుకుంటున్న స్వప్నాలేమీ లేవు. నన్ను నేను పై అంచెకు చేర్చుకోవడానికి ఎటువంటి సంఘర్షణా జరపడం లేదు. అలాగని రోజు మిట్టమధ్యాహ్నం వరకు నిద్రపోయే బద్ధకస్తుడినీ కాను. సాధించాలకునే విజయాలను తలచుకుంటూ రాత్రి బాగా పొద్దుపోయేవరకు నిద్రపట్టని కార్యసాధకుడినీ కాను. బహుశా, నేను జీవితాన్ని ఉన్నది ఉన్నట్టు స్వీకరించడం నేర్చు



కున్న వ్యక్తిని కావచ్చు. అందుకేనేమో, నేను దేని గురించీ వెంపర్లాడను. అందువల్ల ఇతరులకు ఇవ్వడానికి నా వద్ద సలహాలేమీలేవు బోధించడానికి వివేక వచనాలేమీ లేవు. నాకు అనుచరులు అక్కర్లేదు. ఒక సామాన్య మానవుడిగా జీవించడమే నాకు ఇష్టం. నేను నిజంగా సామాన్యుడినే.

నేను ఎప్పుడూ కూడా ఒంటరిగానే నడకకు వెళతాను. నాకు తోడుగా ప్రకృతి అంతే. ఆ రోజు తెల్లవారుఝామున 5గంటలైంది ఆకాశంలో ఇంకా మెరుస్తున్న చంద్రుడు నాకు దారి చూపిస్తున్నాడు. చంద్రుడిని పశ్చిమాన కొండల్లోకి తరిమివేయడానికి సూర్యుడు ఇంకా తూర్పున ప్రత్యక్షం కాలేదు. అలా నడుస్తూ, నడుస్తూ ఆంజనేయ స్వామి గుడి వద్దకు వచ్చాను. అక్కడ రాత్రి బస చేసిన ఉత్తర భారత టూరిస్టులు కనిపించారు. వారి బస్సులు కృష్ణా నది గట్టున కొండ వంపు దారిలో నిలిపివున్నాయి. ఆ టూరిస్టులు నదిలో ఉదయ స్నానాలు చేసి, ఆంజనేయ దర్శనానికి వెళుతున్నారు. నేను అలానే ముందుకుసాగుతూ ప్రకాశం బారేజ్ రోడ్డును దాటి కిందకు దిగాను. బకింగ్‌హాం కాల్వ మీది వంతెన పైన నడచి అమరావతి వెళ్ళే కృష్ణా నది కరకట్ట రోడ్డుపైకి చేరాను. కరకట్టు రోడ్డు మొదట్లో పి.డబ్ల్యు.డి వర్క్‌షాప్ ప్రధాన గేటు వద్ద ఉన్న చిన్న కోర్టులో వీధి లైటు వెలుగులో కొందరు మధ్య వయసు పెద్దమనుషులు బ్యాడ్మింటన్ ఆడుతూ కనిపించారు. ఆట ఇచ్చే చురుకుదనం, జట్టుగా ఆడుకోవడంలోని ఆనందంతో వారు చిన్న పిల్లల్లా కేరింతలు కొడుతున్నారు. మరి కొందరు నదిలో ఈత కొడుతున్నారు. నేను కరకట్ట దిగువన ఉన్న పొలాల్లోకి వెళ్లి ప్రకృతి అందాలను ఆస్వాదించసాగాను కరకట్ట మీద కొద్దిగా జనసంచారం ఉంది పొలాల మధ్య నిశ్శబ్దంలో నా అడుగుల సవ్వడి, నా శ్వాస, నా గుండె చప్పుడు తప్ప మరేమీ నాకు తోడు లేవు.

తెలతెలవారుతుండగా పక్షులు నిద్ర లేచి ప్రాతః గీతాన్ని ఆలాపిస్తున్నాయి. నేను 'ఎ. ఆర్. రెహమాన్ అని పేరు పెట్టుకున్న పక్షి కమ్మగా పాడుతోంది. కు, కుహూ కుహూ.. విన్నారా ప్రేమ, ప్రేమా... ప్రేమదేశంలో పాట. నిశ్శబ్దం నుండి అతిశయానికి... మెల్లగా మొదలై, కమ్మని రాగంతో, ఓ భిన్నమైన శబ్దం, బీట్ అలా ఎత్తుకి, ఆకాశానికి, ఇంకో పాట, ప్రేమదేశం నుండి వెన్నెల, వెన్నెలా, మెల్లగా రావె, పూల తేనెలే తేవె, ఈ పాట విన్నాక వినండి ప్రేమఘోషని గమ్మత్తుగా, మత్తుగా, ఆనందంతో ఆశ్చర్యపోతూ.. కీరవాణి అని నేను పిలుచుకునే మరో పక్షి కూడా తన విలక్షణ రాగం వినిపిస్తోంది. కట్ట మీద నాకు రోజూ తారసపడే ఓ కుర్రాడు, సీతారామ శాస్త్రి పాటలే పాడుకుంటూ వెళతాడు. అతడు దగ్గర్లోని పల్లె నుంచి కూరగాయల మూటలు లేదా అడవి ఆకుల కట్టలతో పొద్దున్నే సైకిల్ మీద విజయవాడకు వెళతాడు. అతడూ నాలానే ఒంటరి పథికుడు. కానీ, నాలా నిశ్శబ్ద పథికుడు కాడు. తన గాత్ర సంగీతంతో ఉదయాలను శబ్దిస్తాడు. రోజూ అతడి పాటలు విని అతని అభిమానిగా మారాను. అతడు ఇవాళ ఓ శ్రావ్యమైన గీతం ఆలాపిస్తూ, పొగమంచులో నన్ను దాటి వెళుతున్నాడు. అతడితోపాటే పాట మెలమెల్లగా దూరమవసాగింది.

నీలాల కనుపాప లోకాన్ని చూస్తోంది  
తన రూపు తానెపుడు చూపించలేనంది  
అద్దంలా మెరిసే ఒక హృదయం కావాలి  
ఆ మదిలో వెలుగే తన రూపం చూపాలి  
రెప్పల వెనుక ప్రతి స్వప్నం కల ఒలికిస్తుంది  
రెప్పలు తెరిసే మెలకువలో కల నిద్రిస్తుంది

ఈ పాట రాసినకవికీ, దాన్ని ఆలపించిన కుర్రాడికీ, ఆ పాటను హాయిగా ఆస్వాదించే అవకాశమిచ్చిన ఉదయానికీ మనసులోనే ధన్యవాదాలు అర్పించుకున్నాను. అవును, తన పాటలతో లోకానికి వెన్నెల ప్రసరించే

'సిరివెన్నెల' సార్థకనామధేయుడు.

నడక ముగించుకుని తిరిగివచ్చి, నా రోజువారీ విధులలో నిమగ్నమైపోయాను.

***

నేను చాలా పుస్తకాలు చదువుతాను. బోరు కొట్టే కథలు కొన్ని రాస్తాను. ఆఫీసులో కానీ, మిత్రులతో భేటీలో కానీ, లేక చెట్టు కింద రికామీగా

నీలాల కనుపాప లోకాన్ని చూస్తోంది  
తన రూపు తానెపుడు చూపించలేనంది  
అద్దంలా మెరిసే ఒక హృదయం కావాలి  
ఆ మదిలో వెలుగే తన రూపం చూపాలి  
రెప్పల వెనుక ప్రతి స్వప్నం కల ఒలికిస్తుంది  
రెప్పలు తెరిసే మెలకువలో కల నిద్రిస్తుంది

కూర్చుని ఉన్నప్పుడు కానీ, నా మదిలోని భావాలను తోటివారితో పంచుకుంటాను. వీలు చిక్కినపుడల్లా నాజీవితంలో ఆనందం నింపే సంగీతం వింటాను.

నాలో రేగే ఆలోచనలకు అక్షర రూపం ఇవ్వమంటూ చాలామంది మిత్రులు ఒత్తిడి చేస్తుంటారు. ఆ కథలలో క్లుప్తమైన, పొందికైన సందేశం దట్టించమంటారు. అందుకే, ఏదైనా ఘటన సంభవించినపుడు దానికి నా స్పందనను కథారూపంలోకి మార్చడానికి ప్రయత్నిస్తుంటాను. అయితే, ఆ స్పందన నా వ్యక్తిగతమైనది కాబట్టి, అది పరిపూర్ణ స్పందన కాదేమోననీ, పరిమిత స్పందనేనని అసంతృప్తి చెందుతాను. చాలాసార్లు, అదేపనిగా మాట్లాడుతూ మిత్రులకు బోర్ కట్టిస్తుంటాను. ఆ అనుభవంలో నుంచి క్లుప్తంగా, స్పష్టంగా చెప్పవలసింది చెప్పడానికి ప్రయత్నించసాగాను. తృప్తిగా జీవించడంలో ఆనందాన్నీ, మనల్ని జీవితంలో ఉన్నత స్థితికి తీసుకెళ్ళే మంచి అలవాట్లనూ, చీకటికి అవతల వెలుగు ఉందనే సత్యాన్నీ కొద్ది మాటల్లోనే విడమరిచి చెప్పడానికి ప్రయత్నించసాగాను.

అయితే, నేను అశేష జనసమూహాలను ఓ మహోన్నత లక్ష్యం వైపు నడిపించే శక్తి ఉన్న నాయకుడిని కాను. ఈ లక్ష్యపు మర్మాలన్నీ అర్థంచేసుకోగల తాత్వికుడినీ కాను. ఓ సాదాసీదా మనిషిని నేను.

అందువల్ల ఇంతవరకు నేను చదివినదంతా మళ్ళీమళ్ళీ చదివి చరిత్ర నుంచీ, మహనీయుల నుంచీ మంచిని నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను. నేను అలా నేర్చుకున్నదంతా తోటివారితో పంచుకో

ఉత్తర భారతావని విహార యాత్రలు

Jaipur - Agra - Shimla - Kullu - Manali - Vaishno Devi - Amritsar - Kashmir


Taj Mahal, Agra


Raghunath Mandir, Jammu

SPECIAL OFFER

Tour No. 4 : Over 400 tickets are offered at a discount of Rs. 1,000/- per ticket on priority of booking.

Tour No. 8 : About 100 tickets are offered at a discount of Rs. 1,000/- per ticket on priority of booking.

ఢిల్లీలో అసలైన తెలుగు భోజనం

మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల హోటల్ సదరన్‌లో బస చేయండి. రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి / కామత్ రెస్టారెంట్లలో లభించును.

We arrange economy flight tickets.

Car Rental A.C. / Non A.C. • Coaches on Hire 12 / 18 / 25 / 35 / 45 Seater

Our offices : Mumbai • Chennai • Bangalore • Vijayawada • Vizag

We are in need of Assistant Managers / Marketing Executives and Steno-Typists. Interested candidates may send their Bio-data with Passport Size Photo.

| PACKAGE TOURS | Frequency | Fare: Rs. |
|---|---|---|
| Tour No. 4 : Jaipur • Agra • Mathura (By Volvo Coach with A.C. Room Accommodation & Guide). Duration: 2 days. | Mon/Wed/ Friday | 2,100/- |
| Tour No. 8 : Shimla • Kullu • Manali • Rohtang pass • Chandigarh (With Veg. Food, by A.C. Coach, A.C. / Non A.C. Room Accommodation & Guide.) Duration: 6 days. (By Volvo Coach) | Thursday → | 6,900/- 7,900/- |
| Tour No. 9 : Manali • Rohtang Pass • Dalhousie • Vaishnodevi • Indo-Pak Border • Amritsar (With Veg. Food, by A.C. Coach, A.C. / Non .A.C. Room Accommodation & Guide.) Duration: 9 days. | Wed | 9,800/- |
| Tour No. 10 : Kashmir Package • Jammu • Srinagar • Gulmarg • Pahalgam • Amritsar. Duration: 7 days. "Delhi - Srinagar by flight one way on extra charges" (Optional) (By A.C. Coach with A.C. Room Accommodation & Guide.) | Friday | 7,500/- |

We are running L.F.C. / L.T.C. Tours. All tours are by Super Deluxe Buses starting from our New Delhi Office.

SOUTHERN TRAVELS PVT. LTD.
(Recognised by Ministry of Tourism, Govt. of India) since 36 years

ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ

Stay at HOTEL SOUTHERN, While in NEW DELHI



Head Off.: 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi-110 005
Ph: 2572 2210(10 Lines), 2573 9508, Fax: 011-2575 1308
E-mail: southerntravelsindia@vsnl.com website: www.southerntravelsindia.com
Branch Off.: Mustafa Towers, Near Hotel Ayodhya, Lakdi-ka-pul, Hyderabad - 04.
Ph: 2330 3561, 2331 8866, Mobile: 98481 52883, E-mail: hyd1_southhyd@sancharnet.in

Impact Advtg.

వడానికి నడుం బిగించాను.

నేను అలా సంపాదించిన విజ్ఞానాన్నీ లేదా జ్ఞానాన్నీ మీతో పంచుకునే ముందు చిన్న కథ చెప్పదలిచాను. అది నేను చాలా కాలం క్రితం చదివిన కథ. ఇప్పటి పరిస్థితులకూ, నా ముందున్న సవాళ్ళకూ చక్కగా సరిపోయే కథ అది.

''అనగనగా ఒక రాజు, అతడికి మానవ జాతి చరిత్ర తెలుసుకోవాలని కోరిక పుట్టింది. ఆ సంగతి తెలుసుకున్న ఒక రుషి అయిదు వందలసంపుటాల మానవ చరిత్రను రాజుకు అందించాడు. రాచకార్యాలతో తీరిక లేకుండా ఉన్న ఆ మహారాజు, మొత్తం చరిత్రను కుదించి తీసుకురమ్మన్నాడు. ఇరవై ఏళ్ల తర్వాత ఆ రుషి 50 సంపుటాల సంక్షిప్త చరిత్రతో తిరిగొచ్చాడు. అప్పటికి ముసలివాడైపోయిన రాజుగారు అన్నీ సంపుటాలు చదివే ఓపిక తనకు లేదన్నాడు. దాన్ని మరింత కుదించమన్నాడు. మరో ఇరవై ఏళ్ళు గడిచాయి. రుషి కూడా ముది వగ్గు అయిపోయాడు. ఈ సారి ఒకే ఒక సంపుటంలో చరిత్రను కుదించి తీసుకొచ్చాడు. అప్పటికి రాజుగారు మరణావస్థలో ఉన్నాడు. దాన్ని చదివే శక్తి ఆయనలో లేకపోయింది. అప్పుడు ఆ రుషివర్యుడు మానవుడి చరిత్రను ఒకే ఒక వాక్యంలో రాజుగారికి బోధించాడు. ఆ వాక్యం ''మానవుడు పుట్టి, జీవితంలో నానాబాధలు అనుభవించి చిట్టచివరకు మరణిస్తాడు'' అని.

రుషి వాక్యం ఇచ్చిన సందేశం అర్థం ఏమిటి? ఈ ప్రశ్న నన్ను తొలచివేసేది. అంటే, నేను ఇంత కాలం చదివిందంతా వ్యర్థమేనా? నేను నేర్చుకున్నదీ, తర్జనభర్జనలు జరిపినదంతా నిష్ఫలమేనా? మళ్ళీమళ్ళీ అయోమయంలో ఇరుక్కుపోవడం తప్ప నేను సాధించినదేమీ లేదా? కానీకాదు. మనిషంటేనే ఆలోచనా జీవి. మంచి ఆలోచనల గొప్ప విజ్ఞానానికి దారితీస్తాయి. ఏమీ నేర్చుకోకుండా, మనభావాలను ఎవరితోనూ పంచుకోకుండా విజ్ఞానం సాధించలేం.

కాబట్టి జీవిత సత్యాలను సమగ్రంగా, సంక్షిప్తంగా నేర్చుకుని ఆచరణలోపెట్టడానికి నేను చేసే కృషి అంతా అర్థవంతమే. అందువల్ల నన్ను నేనూ, నా చుట్టూ ఉన్న ప్రపంచాన్నీ అర్థం చేసుకొనే సూత్రాలుగా ఇంతవరకు నేను తెలుసుకున్న అంశాలను క్రోడీకరించాను. మనిషి తనను తాను అర్థం చేసుకోవాలంటే తనను తాను భౌతికంగా, భావోద్వేగపరంగా, మేధాపరంగా, ఆధ్యాత్మికంగా తరచితరచి పరిశీలించుకోవాలి.

ప్రతి మనిషీ ఈ భూమిమీద నెరవేర్చవలసిన కర్తవ్యం ఒకటి ఉంటుంది. ఆ కర్తవ్య నిర్వహణ నుంచే మంచి జీవితం, అధికారం, కీర్తిప్రతిష్ఠలు, ధనం లభిస్తాయి. కర్తవ్య నిర్వహణ అంటే మరేమీ కాదు, సదాశయంతో కృషి చేయడమే.

***

**మొదటి సూత్రం:** గొప్ప ఫలితాలు సాధించానుకునేవారంతా గ్రహించవలసిన సూత్రమిది.

*''జానాతి, ఇచ్ఛతి, యతతే, కరోతి''*

అంటే: తెలుసుకొనును, ఇష్టపడును ప్రయత్నించును, పని చేయును.

విజ్ఞానం+ ఆశయం+చిత్తశుద్ధితో కృషి=గొప్ప ఫలితాల సాధన.

ఒక అంశం గురించి పూర్తిగా అవగాహన చేసుకోకుండా దాన్ని ఆశించడం వృథా. గట్టిగా ఆశించనిదే దేని కోసమూ చిత్తశుద్ధితో కృషి చేయలేం. కాబట్టి ఒక అంశం పూర్వాపరాలతో పాటు దాన్ని సాధించడంలో మన బలాలూ బలహీనతలను కూడా అవగాహన చేసుకోవాలి. మన లోపాలనూ, బలహీనతలనూ గుర్తించి వాటిని అధిగమించడం ముఖ్యం. ఆశించినదాన్ని సాధించలేకపోతే, మనం దాని గురించి పూర్తిగా అవగాహన చేసుకోలేదన్న మాట. దాన్ని సాధించాలన్న ఆశయం, కోరిక మనలో బలంగా లేదన్నమాట లేదా మన కృషిలో లోపం ఉందన్నమాట.

**రెండవ సూత్రం:** శారీరక ఆరోగ్యం మానసిక ఆరోగ్యానికీ, యోగక్షేమాలకూ పునాది.

ఒక అంశం పూర్వాపరాలతో పాటు దాన్ని సాధించడంలో మన బలాలూ బలహీనతలను కూడా అవగాహన చేసుకోవాలి. మన లోపాలనూ, బలహీనతలనూ గుర్తించి వాటిని అధిగమించడం ముఖ్యం. ఆశించినదాన్ని సాధించలేకపోతే, మనం దాని గురించి పూర్తిగా అవగాహన చేసుకోలేదన్న మాట. దాన్ని సాధించాలన్న ఆశయం, కోరిక మనలో బలంగా లేదన్నమాట లేదా మన కృషిలో లోపం ఉందన్నమాట.

*''యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మను*
*యుక్త స్వప్నావబోధన్య యోగోభవతి దుఃఖహ''*

ఆహార విహారాలలో, పని విరామాలలో యుక్తాయుక్త విచక్షణనూ అంటే సంయమనాన్ని పాటించాలి. ఏది సరైనదో దాన్ని పాటిస్తే శారీరక, మానసిక ఆరోగ్యం వరిస్తాయి.

**మూడవ సూత్రం:** మానసిక సమతుల్యత.

''మన భావోద్వేగాలపై అదుపు సాధించలేకపోతే, అవే మనపై అదుపు సాధిస్తాయి''.

ఇది ఓర్పుకు సంబంధించిన సూత్రం. భావోద్వేగాలను అదుపులో పెట్టుకుంటే జీవితంలో సమతుల్యత ఏర్పడుతుంది.

**నాలుగో సూత్రం:** మేధా పటిమకు సంబంధించినది.

''విజ్ఞానమే శక్తి''

ఇది గ్రహిస్తే ఎలా జీవించాలో తెలుస్తుంది. జీవితానికి అవసరమైన విజ్ఞానం సమకూర్చుకుంటాం.

**అయిదవ సూత్రం:** ఆధ్యాత్మిక అవగాహనకు సంబంధించినది.

''యేనేదం సర్వం విజానాతి తంకేన విజానీయాత్?''

ఎరుగుదానిని దేనితో నెరుగవలయును?

సర్వజ్ఞ శక్తిని తెలుసుకొనుట ఎలా? ఏ సాధనంతో దాన్ని తెలుసుకోగలవు? ఆ సాధనమే ఆ సర్వజ్ఞ శక్తి అయినపుడు దాన్ని తెలుసుకొనుట ఎలా సాధ్యం? అది సాధ్యపడదనే సంగతి బోధపడితే ఆధ్యాత్మికతకూ, దేవునికీ సంబంధించిన విషయాలను ఆ దేవుడికే వదలివేసి వినమ్రతను పాటిస్తాం.

నా వరకు నేను ఈ సూత్రాలను ఆచరించి ప్రయోజనం పొందాను. బహుశా అవే ప్రయోజనాలు అందరికీ లభించవచ్చు. అయితే, ఆచరణలో ఒక జాగ్రత్త పాటించవలసి ఉంది.

**అదే ఆరవ సూత్రం:** ముందు జాగ్రత్త.

*''అతి సర్వత్ర వర్జయేత్''*

ఏదీ అతి చేయకూడదు.

నా ఈ రాతప్రతిని మిత్రులకు చూపాను. కొందరికి అది నచ్చలేదు. ఇది చాలదు అన్నారు. నాకు చిరాకు కలిగింది. మరికొందరు నేను గొప్ప వివేకశీలినని పొగిడారు. అది నాలో గర్వం రగిలించింది. మరికొందరు మౌనం పాటించారు. అదినాకెంతో నచ్చింది ఎందుకంటే మౌనం అన్నింటికీ చోటు ఇస్తుంది. ఈ లోకంలోని అద్భుతాలను చూసి అబ్బురపడటానికి కూడా.

ఆ శీతాకాలం మరో ఉదయంపూట నేను మళ్ళీ నడక మొదలు పెట్టాను పశ్చిమాన చంద్రుడు పలకరిస్తున్నాడు. పక్షులు కికిలలాడుతూ నిద్రలేచాయి. తూర్పు ఆకాశం అరుణిమ పుంజుకొంటోంది. చిలుకలు ఒక చెట్టు మీద నుంచి మరో చెట్టు మీదకు ఎగురుతూ ఆడుకొంటున్నాయి. పిచ్చుకలు ఒక పొదలో నుంచి లేచి దట్టమైన చెట్టులో అదృశ్యమయ్యాయి. ఒక ముంగిస బిరబిర రోడ్డు దాటింది. దూరంగా పొగమంచులో నుంచి కూరల కుర్రాడు పాటపాడుతూ వస్తున్నాడు.

కరకట్ట మీద ఒక వృద్ధుడు నా వంక చిరునవ్వు ఒలికించి, కూరగాయల బస్తాను సైకిల్ మీద ఎత్తుకోవడానికి ఉపక్రమించాడు. అది బాగా బరువుంది. అందువల్ల అతడు నోరుతెరచి అడగక ముందే బస్తా లేవడంలో చేయూత ఇచ్చాను. ఆయన మళ్ళీ మందహాసం చేసి బస్తాను సైకిల్ క్యారేజీకి గట్టిగా కట్టడం మొదలుపెట్టాడు. నిశ్శబ్ద సంభాషణ ముగించి మళ్ళీ నడక మొదలు పెట్టాను.

సైకిల్ మీద కుర్రాడు పాట పాడుతూ నన్ను దాటి వెళ్ళాడు.

పాదాల్ని నడిపించే ప్రాణాల రూపేది?
ఊహల్ని కదలించే భావాల ఉనికేది?
వెన్నెల గారమా జాబిల్లిని చేర్చుమా
కోయిల గానమా నీ గూటిని చూపుమా

అవును ఈ రమణీయ లోకంలో పుట్టుకకూ, గిట్టుకకూ మధ్య మనం అబ్బురపడటానికి చాలా చాలా విశేషాలున్నాయి. బాధలు, ఆనందం; ద్వేషం, కోపం; ప్రేమ, కారుణ్యం; లక్ష్యాలు, కార్యసాధన; పేదరికం, సంపదలు చివరకు అవేవీ లెక్కలోకి రావు. మిగిలేదల్లా ఈ సుందర భూమి, అందమైన, క్లుప్తమైన జీవితం. అంతే.